జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :68 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 14 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489



2లో..

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ

మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్

సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం



14,15 తేదీల్లో రెండ్రోజులు పాటు సదస్సు

తైవాన్ కంపెనీలతో రెండు కీలక ఒప్పందాలు

ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు వెల్లడి

# సిఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

విశాఖపట్నం:విశాఖలో రెండురోజుల పాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సముద్రతీర నగరం విశాఖపట్టణం అందంగా ముస్తాబయ్యింది. 14,15 తేదీల్లో సిఐఐ సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రామికవృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్ఏ, క్రియేటివ్ సెన్సోర్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫ్రికర్సర్ ఫ్రి సింగిల్ క్రిస్టర్ క్యాతోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూలులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయన్నారు.



# ఇళ్ల పథకంలో క్రెడిట్ చోరీ స్కీమ్

18 నెలల కాలంలో ఒక్క గజం కేటాయింపు ఏదీ

ఎక్స్ వేదికగా వైకాపా నేత జగన్ విమర్శలు

విశాఖపట్నం:ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ 'ఇళ్లన్నీ మేమే కట్టేశాం' అంటూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు.

# బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

ఆర్టీసికి 400 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం



అమరావతి: సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని గత ఆగస్టు నెల నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకూ ఈ పథకానికైన ఖర్చును ఏపీఎస్ ఆర్టీసీకి చెల్లిస్తూ కూటమి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మహిళల జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది చంద్రబాబు సర్కార్. రెండున్నర నెలల్లో మహిళలకు టికెట్లు జారీ చేసిన మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్త్రీశక్తి పథకం కోసం ఆర్టీసీకి నిధులు విడుదల చేయడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ, అలాగే ఆర్టీసీ కార్మిక పరిషత్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన



విశాఖపట్నం: విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైర్రెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది.




- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు.

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు

మిగతా 2లో



2లో..

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల



2లో..

మంత్రి కొండా సురేఖ

## క్షమాపణలు

పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున



2లో..

32 కార్లతో వరుస పేలుళ్ల కోసంరెడీ అయిన ముష్కరులు

డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్

దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

# ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు



2లో..

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

3వేలకు పైగా పెరిగిన బంగారం

వెండి ఔన్సు 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి.



2లో..

## పెరుగుతున్న చలి తీవ్రత

సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు

అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

- హోరాహోరీగా పోరాడిన
- కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి
- గెలుపుపై ఎవరి అంచనాలు వారివే
- ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

2లో..

407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు.



# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్




అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని

సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్:తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల పక్రియ మొదలుకానుంది.

# మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

హైదరాబాద్:తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య- సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ. ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

# ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు



న్యూఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

## 3వేలకు పైగా పెరిగిన బంగారం

హైదరాబాద్:బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కొలొచ్చాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల పసిడి ధర ఒక్కరోజే దాదాపు రూ.3 వేలకు పైగా పెరిగి రూ.1,31,500కు చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర ధర రూ.1,17,150 పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజే రూ.10వేలకు పైగా పెరిగి రూ.1,71,300కు చేరింది. అంతర్జాతీయంగా మర్కెట్‌లో పసిడి ధర ఔన్సు మళ్లీ
4200 స్థాయిని దాటి 4,218 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. అమెరికా చరిత్రలో అత్యధిక కాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ఎట్టకేలకు ముగిసింది. దీంతో ఆర్థిక కార్యకలాపాలు ఎప్పటిలానే యథావిధిగా కొనసాగనున్నాయి. ముఖ్యంగా ఎకనామిక్ డేటా వెలువడనుంది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతకు మార్గం సుగమం కానుంది. ఈ కారణంతోనే బంగారం ధర పెరుగుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలహీన పడడం, సెంట్రల్ బ్యాంకుల నుంచి కొనుగోళ్లు ఎప్పటిలానే కొనసాగుతుండడం కూడా పసిడి డిమాండ్‌కు కారణమని పేర్కొంటున్నారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

హైదరాబాద్/ఆదిలాబాద్: రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే
అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ూష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది.
అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ , ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. బిజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం
ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించ నున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. 99,771 మంది పురుషులు ఓటు వేశారు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్


హైదరాబాద్:భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా..
అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ూగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

## అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు

న్యూఢిల్లీ: జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదురాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్-ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్



న్యూఢిల్లీ: తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు
దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో సినీ నటి స్నేహ

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి నవంబర్ 13**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు కేతు సర్ప దోష నివారణ పూజలను సినీ నటి స్నేహ కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. గురువారం సహస్ర లింగం వద్ద రూ 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు.సినీ నటి స్నేహ మీడియాతో మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులతోనే చాలా సంతోషం గా ఉన్నానని శివపార్వతుల దీవెనల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయం కు వచ్చినట్లు వివరించారు

# ఎల్. ఆర్. ఎస్ డబ్బులు చెల్లించిన సభ్యుల ప్రొసీడింగ్స్ ను వెంటనే విడుదల చేయాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్. బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబ్నగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ గారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీమ్ %ూ. =. ూ% డబ్బులు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడం ద్వారా చాలామంది సభ్యులు రెగ్యులరైజ్ కొరకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించారు. కానీ ఇప్పటివరకు చాలామందికి ప్రొసీడింగ్స్ అందలేదు. ఎల్ వన్ ఎల్ టు,ఎల్ త్రీ క్లియరెన్స్ కొరకు సభ్యులు రెవెన్యూ, ఇరిగేషన్ మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు తప్ప వారి సమస్యలు వినే నాధులే లేరు, సభ్యులు కార్యాలయాలకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న సిబ్బంది గ్రౌండ్ వర్క్ వెళ్లారు లేదా శాసనసభ్యులు మీటింగ్ ఉంది లేదా కలెక్టర్ గారి మీటింగ్ కి వెళ్లారు అని సమాధానాలు చెప్తున్నారు. ఇదే అదనుగా భావించి రాష్ట్రంలో కొందరు అధికారులు సిబ్బంది చేతికి అందినంత డబ్బులు దండుకొని మీ పని అయిపోతుంది అని చెబుతున్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లాలు. కాబట్టి ప్రభుత్వంపై అధికారులు ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీం క్రింద డబ్బులు చెల్లించిన సభ్యుల స్పెషల్ డ్రైవ్ ద్వారా త్వరితగతిన ప్రొసీడింగ్స్ క్లియరెన్స్ ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ కోర్ కమిటీ సభ్యులు భాను ప్రతాప్ , భాస్కర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి , శివ శంకర్ గ రవీందర్ , వెంకటయ్య బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పేదల తిరుపతి కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డిలుతెలంగాణ పేదల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కురుమూర్తి వెంకటేశ్వర స్వామివారి."బ్రహ్మోత్సవాలను" పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ మంత్రి వాకిటి శ్రీహరి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి తేజ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వాదాలు అందించారు.పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి క్షేత్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని సభాపతి పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 58వగ్రంథాలయ వారోత్సవాలు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల టౌన్ నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రరియన్ సుజాత తెలిపారు. గురువారం నాడు ఆమె మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమాలలో పాల్గొన్న ప్రముఖులు మొదలైన వారిని స్మరించుట స్వాతంత్ర సమరయోధులపై వక్తల ప్రసంగాలు, 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర పోరాటంపై ప్రముఖులు మరియు స్థానిక స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, 18న విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసారచన, వ్యక్తిత్వ పోటీలు,19న మహిళా దినోత్సవం, 20న అక్షరాభ్యాసత దినోత్సవం డిజిటల్ లైబ్రరీ వినియోగంపై ధోరణి స్వీయ పట్టణంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రరియన్ సుజాత తెలిపారు.

# నూతన గృహ ప్రవేశం మరియు వివాహానికి హాజరైన మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణం, టీచర్స్ కాలనీలో చెందిన %BRS% సీనియర్ నాయకులు వెంకటసాగర్ నూతన గృహ ప్రవేశానికి హాజరై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి మండలం చిమనగుంట పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భగవంతు భాగ్యలక్ష్మి కుమారుడు శ్రీరామ్ హర్షిని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం, విష్ణు సాగర్, మురళి సాగర్, జోహెబ్ హుస్సేన్ చిట్యాల రాము ఆరిఫ్ ధర్మశాస్త్రి రామకృష్ణ రాజేశ్వర్ రెడ్డి బాలయ్య విష్ణు సత్యనారాయణ చారి అంజి రమేష్ నాయక్ కేశవులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న వనపర్తి జిల్లా పీఆర్వో ను అభినందించిన జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్, ఐపీఎస్.



హైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్ లో మూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, ఐపీఎస్ శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్. రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఐపీఎస్. చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నందున గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పిఆర్వో రాజా గౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పీఆర్వో ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలు కావాలి. ప్రతి సంఘటనలో పోలీసుశాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం" అని ఎస్పీ అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి... ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్.



**ఉదయం న్యూస్ రుద్రవరం.**

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. బుధవారం ఆలమూరు గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్ పథకం కింద మంజూరైన కొత్త ట్రాక్టర్ తో ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త ను పారిశుద్ధ కార్మికులు సేకరిస్తారన్నారు. ఈ చెత్తను గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రంలో నిల్వ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా బుట్ట లో నింపి పారిశుద్ధ్య కార్మికులు కాలనీకి వచ్చిన సమయంలో ట్రాక్టర్లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి

సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాములేటి, నాయకులు పాణ్యం నాగేష్, జయరాముడు, పత్తి బ్రహ్మయ్య, బాచేపల్లి వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రహీం, మాజీ ఎంపీటీసీ ఖాదర్ హుస్సేన్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రప్ప పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలకు హాజరైన తుగ్గలి నాగేంద్ర,గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,టిడిపి రాష్ట్ర కార్యదర్శి,మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలు కేరళ రాష్ట్రం, త్రివేంద్రం సమీపంలోనే కోవెల బీచ్ లో వివాహ వేడుకలు గురువారం జరిగాయి.ఈ వివాహ వేడుకలకు కేరళ రాష్ట్రంలోనే మంత్రులు,పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులు హాజరయ్యారు .వీరితోపా టు తుగ్గలి నాగేంద్ర,గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి లు కూడా వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన వారందరిని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ ఆప్యాయంగా పలకరించి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

# కష్టపడి చదివే విద్యార్థి ఎప్పుడూ ఓడిపోడు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని బండారు నగర్ కాలనిలోని హాద్య కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్ ను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. పోటి పరీక్షల్లో లెక్కల పట్టు, సమయపాలన, దృష్టి కేంద్రీకరణ అత్యంత కీలకమని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మీరు ఎస్సై, కానిస్టేబుల్ కావాలని లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం.ప్రతీ విజయానికిక్రమశిక్షణ, కృషి, సమయపాలన పునాదులు.నేను కూడా మీలాగే విద్యార్థి దశలో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నాను. విజయానికి కేవలం కలలు కాదు, క్రమబద్ధమైన సాధన కావాలి. రోజూ నిర్దిష్ట సమయపట్టికతో లెక్కల సాధన చేయడం, మాక్ టెస్ట్ ల ద్వారా తన బలహీనతలను గుర్తించడం మీ లక్ష్య సాధనానికి దారి చూపుతుంది. మీరు సాధించే ప్రతి సెకను లెక్కలోకి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, "మీ ప్రయత్నం శ్రమతో, నిబద్ధతతో ఉంటే పోలీసు ఉద్యోగం ఖాయం. ప్రతి లెక్క, ప్రతి సూత్రం మీద పట్టు సాధిస్తే పరీక్ష భయం మీకు ఉండదని, అభ్యర్థులకు చదువులో నిబద్ధత, శారీరక దృఢతతో పాటు మానసిక స్థైర్యం కూడా అవసరమని వివరించారు. విద్యార్థులు ఎస్పీ ప్రసంగం ద్వారా ఉత్సాహభరితంగా స్పందించారు. రోజూ లెక్కలు సాధన చేయండి %-% విజయం మీ చేతుల్లోనే ఉంటుందని ఎస్పీ తెలిపారు.అనంతరం కోచింగ్ సెంటర్లో గ్రాండ్ టెస్టులో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ ను ప్రేమ పేరు తో వేధించిన వ్యక్తి అరెస్ట్.?

**కేసుసిద్ధిపేట 2 టౌన్ పోలీస్ స్టేషన్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




నిందితుని వివరాలు:ఎండి సమీర్ తండ్రి రఫీ, వృత్తి కూలీ, నివాసం డబుల్ బెదురూమ్ సిద్దిపేట పట్టణం సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ : 10-11-2025 రోజున రాత్రి బాలిక ఇంటికి వెళ్లి ఆమె తల్లి తండ్రులకు మీ కూతురు ని ప్రేమిస్తున్న, పెళ్లి చేసుకుంటా, అని గొడవ చేసినా సమీర్ పై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 11-11-25 రోజున ఎండి అసిఫ్ ఎస్సై కేసు నమోదు చేసి 13-11-2025 రోజున అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కొరకు కోర్ట్ లో హాజరు పరిచనైనది.ఈ సందర్భంగా ఎసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.

ఎవరైనా మహిళలను, బాలికలను వేధించిన మరియు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడినా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన

**విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి.జిల్లా పరీక్షల ఉప కమిషనర్ గోవింద నాయక్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని గల పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా పరీక్షల ఉప కమిషనర్ గోవింద నాయక్ గురువారం రోజున పరిశీలించారు.పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా తుగ్గలి మండలంలో గల తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను,నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను,జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించి,పాఠశాలల పరీక్ష కేంద్రంలో గల సదుపాయాలను ఆయన పరిశీలించారు.అనంతరం హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గోవింద నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు.పిల్లలలో ఉన్న ఇతర అలవాట్లను వదిలించుకుని పూర్తిగా పరీక్షలపై దృష్టి పెట్టేలా వారికి దిశా నిర్దేశం చేయాలని,కనీసం 90 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆగస్టీన్,రాజ మోహన్ రావు,నోవి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య,ఎగ్జామినేషన్ సీనియర్ అసిస్టెంట్ పిఎంసి ఖాన్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు,సీఆర్పీ లు ప్రసాద్,నాగేష్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కడిమెట్ల, ఎర్రకోట గ్రామాల నుంచి ఎమ్మిగనూరు కు బడి బస్సు ని ఏర్పాటు చేయాలి - ఆర్ పి ఎస్ ఎఫ్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు మండలంలో కడిమెట్ల, ఎర్రకోట గ్రామాలు నుంచి నిత్యం వందల మంది విద్యార్థులు పై చదువులు కోసం ఎమ్మిగనూరు కి వస్తున్నారు వాళ్ళ కోసం బడి బస్సు ని ఏర్పాటు చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, డివిజన్ అధ్యక్షులు విష్ణు ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆఫ్రిది మాట్లాడుతూ కడిమెట్ల, ఎర్ర కోట గ్రామలు నుంచి నిత్యం వందల మంది విద్యార్థులు పై చదువులు కోసం ఎమ్మిగనూరు కి వస్తున్నారు కానీ బస్సు లు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలకు మరియు కళాశాలనికి సమయానికి చేరుకోవడం లేదని దీనివల్ల వాళ్ళు తరగతులు మిస్ అవుతున్నారని అన్నారు. అలాగే ఎర్రకోట గ్రామం లో రోడ్లపై విద్యార్థులు వేచి ఉన్న కూడా బస్సులు నిలపడం లేదు అని,గతంలో ఈ విషయంపై డిపో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కావున తమారు ఇప్పటికి అయినా స్పందించి ఆ గ్రామాలుకు బడి బస్సు ఏర్పాటు చేయాలి అని వారు అన్నారు .



ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ ఆళ్లగడ్డ పట్టణంలోని, %MV% నగరంకు చెందిన షేక్ ఖాసీం గారు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి గారు.....

ఉదయం

# కేసీర్ కెసిఆర్ పై జనవరి 19 వరకు చర్యలొద్దు:



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా కెసిఆర్ పై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. వచ్చే ఏడాది జెఏ ఎన్, 19 వరకు ఆయన తోపాటు హరీశ్ రావు, ఎస్కే జోషి, స్మితా సభర్వాల్పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్ట చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వం తరపున న్యాయవాదికి నాల్గు వారాల సమయం ఇచ్చింది. తదుపరి విచారణను జేఏ ఎన్ 19కి వాయిదా వేసింది.

# బీసీ.కార్పొరేషన్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలి ..!

**చేతివృత్తుదారుల సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డమాను వీరశేఖర్ ,**



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదరణ పనిముట్లు పంపిణీ చేసి వృత్తిదారులు ఆదుకోవాలి కేంద్రంలో విశ్వకర్మ యోజన పథకం క్రింద, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన తర్వాత చేతి వృత్తి దారులకు, పేదలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడిచింది. గత ప్రభుత్వం 56 కుల,వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండానే చేతి వృత్తి దారులను దారుణం గా మోసం చేసింది. తక్షణమే నిధులు కేటాయించాలని చేతివృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం కడప బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఇ.డి) కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా చేతులతో సమాఖ్య జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడుతూ....ఈప్రభుత్వం కూడా ఇటీవల దాదాపు 60 కుల,వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇస్తామని అప్లికేషన్లు స్వీకరించి లబ్ధిదారులనుకూడా ఎంపిక చేసి నేటికీ రుణాలు మంజూరు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సాధారణ పేద చేతి వృత్తి దారుల కు అందుబాటులో లేవు.తిరిగి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆదరణ -3 పథకం కింద సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో 30 రకాల చేతి వృత్తి దారులు ప్రధానంగా చేనేత,మత్స్యకార, రజక,నాయి బ్రాహ్మణ, వాయిద్య కారులు,గొర్రెలు, మేకల పెంపకం దార్లు, కల్లు గీత, కుమ్మరి, కమ్మరి,వడ్రంగి, కంచర, శిల్పులు, దర్జీలు,వడ్డెర, పందుల పెంపకం, మేదర, పూసలు, అరెకటిక, చర్మకార, దూదేకుల,తదితర చేతి వృత్తిదారులందరూ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. కావున తమరు దయచేసి ప్రభుత్వం తరపున చేతి వృత్తి దారులకు నేడు మారిన సాంకేతిక, యంత్ర పరికరాలను, పనిముట్లను కొనుగోలు చేసేందుకు కనీసం 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధితో చేతి వృత్తి దారులందరూ తమ సొంత కాళ్లపై నిలదొక్కుకొని జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. బీసీ కార్పొరేషన్ ఈడీ ని కలిసిన వారిలో చేతి వృత్తిదారుల సమాఖ్య కడప జిల్లా సహాయ కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి, (పంచ వృత్తిదారులు)జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు కేశవ (క్షౌరవృత్తిదారులు) రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పొంగూరు నాగరాజు. వెంకట్ రాములు (గొర్రెల మేకల పెంపకం దారుల వృత్తి సంఘం)శివప్రసాద్ కొండయ్య (వంశ వృత్తిదారులు) శివరాంఆచారి, నరసింహ చారి , ప్రసాదు శ్రీనివాసులు

# అరకులోయలో భూ యాజమానికి తెలియకుండా అవకతవకలు .

**తహసీల్దార్ విచారణకు ఆదేశాలు.**

**/అరకులోయ ఉదయం న్యూస్/**




అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం సరభగూడ గ్రామానికి చెందిన కొర్ర మధు తండ్రి కొర్ర సూరన్న పేరున్న భూమి మరో వ్యక్తి పేరుకు మార్చారని, ఆరోపిస్తూ తహసీల్దార్ కు గురువారం ఫిర్యాదు చేశారు.భూ యాజమాని తెలిపిన వివరాల ప్రకారం,ఖాతా నెం 179 , సర్వే నెం 441%జూ% తాను భూమి విక్రయం చేయకపోయినా, తన పేరున ఉన్న రికార్డులు ఎవరో మార్పు చేసినట్లు గమనించినట్లు తెలిపారు.ఫిర్యాదును స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ సంబంధిత భూమిపై పూర్తి సర్వే నిర్వహించి, స్థల స్థితి పరిశీలనతో పాటు పత్రాల పరిశీలన జరిపి నిజానిజాలు వెలికితీస్తాం అని తెలిపారు.తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది త్వరలో ఆ భూమిని సందర్శించి సర్వే చేయనున్నట్లు తెలిపారు. భూమి యజమాని మాత్రం తక్షణమే తన పేరును రికార్డుల్లో తిరిగి చేర్చాలని,నకిలీ మార్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొర్ర మధు కోరారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ బద్దిపడగ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించిన

## రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ మరియుసిద్దిపేట షీటీమ్ బృందం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలిఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ.షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 , స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్
9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, మరియు ఉపాధ్యాయులు,సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ ప్రవీణ్, మహిళా కానిస్టేబుల్ రజిని, మమత పాల్గొన్నారు.

# 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం ..!

**రాయచోటి, నవంబర్ 13: (ఉదయం ప్రతినిధి)**



రాయచోటి నియోజకవర్గం లోని శ్రీనివాస పురం,వెలిగల్లు జలాశయం పనులు పూర్తయితే నియోజకవర్గం వ్యాప్తంగా 70 వేల ఎకరాలు సాగుకు నీరు అందుతుంద అందుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు, గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని తన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి, సతీమణి హరితముతో హరితమ్మ తో కలసి మంత్రి ప్రారంభించారు .ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ10 ఏళ్లుగా శ్రీనివాస్ పురం రిజర్వాయర్ పనులు నిలిచి పొయ్యాయ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు 390 కోట్లు నిధులు సీఎం చంద్ర బాబు నాయుడు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.రూ.25 కోట్లతో వెలిగల్లు కాలువలు పూర్తిచేసేలా నిధులు కేటాయించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.త్వరలోనే టెండర్లు పిలిచి పనులు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. రాయచోటి నియోజకవర్గం లో కరూర్ శాశ్వతంగా రూపుమాపేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు శ్రీనివాసపురం వెలిగల్లు నీళ్లతో నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపి ఆయకట్టు భూములను సాగులోకి తీసుకొస్తామని వివరించారు సాగునీటితోపాటు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు గత ప్రభుత్వం ప్రాజెక్టుగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. రెండు రోజుల క్రితం రాయచోటి పర్యటనకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు సాగునీరు తాగునీరు పై రాయచోటి నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారని సంతోషం వ్యక్తం చేశారు.చిన్నమండెం టౌన్ నందు మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను కుటుంబ సభ్యులతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గారి సతీమణి హరితమ్మ సోదరుడు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి చిన్నమండెం మండల అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, మరియు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో, మండల ప్రజలు సత్కరించారు. బాణ సంచాలతో ఘన స్వాగతం పలికారు .చిన్నమండెం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.మదనపల్లి పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిచ్చిన తేనెటి విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయ లక్ష్యంగా పనిచేయాలి

**టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పరిశీలకులు శివరామకృష్ణ ఇంచార్జ్ సియ్యారి దొన్నుదొర**

:

**/అరకులోయ ఉదయం న్యూస్/**



తెలుగుదేశం కార్యకర్త పేదవాడి గొంతుకై నడవాలని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆ పార్టీ అరకు నియోజకవర్గ పరిశీలకులు లికరణం శివరామకృష్ణ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పిలుపునిచ్చారు. అరకులోయలో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు కరణం బలరామకృష్ణ అధ్యక్షతన సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల, క్లస్టర్, విలేజ్, బూత్, కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సియ్యారి దొన్ను దొర కరణం శివరామకృష్ణ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగువారి శ్వాస తెలుగుదేశం అని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయవలసిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమం, అభివృద్ధి అని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి నుంచి మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలన్నారు. ప్రతి ఇంటా పసుపు జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాటి ఎన్టీ రామారావు దగ్గర నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకు తెలుగుదేశం పార్టీ ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని స్థాపించిన గిరిజనుల అభివృద్ధి కోసం వారి సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రజలలో తెలుగుదేశం పార్టీకి అత్యంత ఆదరణ ఉన్న దానిని ఓట్ల రూపంలో మలుచుకోవడం మన వైఫల్యం చెందుతున్నామని అన్నారు. అత్యంత పారదర్శకంగా తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఏదైనా అంశం ఉంటే సమన్వయంతో మాట్లాడాలి తప్ప బహిరంగ వ్యాఖ్యల వలన మనకు మనమే తక్కువ చేసుకున్న వాళ్లమవుతాం అన్న విషయం గుర్తించాలన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా తనతో పాటు అందరము అడుగులు వేద్దామని దొన్ను దొర సందర్భంగా చెప్పారు. ఎన్టీరామారావు ఏ ఆశయంతో అయితే పార్టీని స్థాపించారో.. నేడు చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ గారు అదే ఆశయంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని మనమంతా వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయ సాధించేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రతినిధుల సభ్యులు, అరకు పార్లమెంట్ కోశాధికారి పంతాల నాగేశ్వరరావు పెదలబుడు సర్పంచ్ పొట్టేలు దాసుబాబు శెట్టి బాబురావు కమిడిసుబ్బారావు మాజీ ఎంపిటిసి సాకేరి అర్జున్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు లోకోయి మహాదేవ్ కిల్లో.ఆనందరావు శతక .బొంజుబాబు కిలో పద్మ వెచ్చంగి కొండయ్య సోవేరి కొండలరావు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన రెడ్యం


**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఖాజీపేట మండలం, బక్కాయ పల్లె కు చెందిన వైఎస్ఆర్సిపి నేత ములపాకు చంద్రమోహన్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి ములపాకు సంజమ్మ,ఆయన కుమార్తె ములపాకు గంగాభవాని లు కార్తీక సోమవారం శ్రీ నాదనాథేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి మోటార్ సైకిల్లో వస్తుండగా టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పి క్రిందపడి గాయాలు అవ్వడంతో మైదుకూరు పట్టణంలోని హెచ్.సి.సి ఆసుపత్రిలో ఆర్థో డాక్టర్ భూమిరెడ్డి చంద్రశేఖర్ తో చికిత్స పొంది స్వగ్రామం బక్కాయ పల్లె లోని వారి స్వగృహానికి రావడం జరిగింది.అలాగే..ఖాజీపేట మండలం, పత్తూరు పంచాయతీ, నాగపట్నం కు చెందిన వైఎస్ఆర్సిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ముత్తూరు రమణ అత్త శ్రీమతి బాలినేని రాజమ్మ ఇంటి వద్ద క్రిందపడి కాలికి గాయమైంది. ఆమెను కడప నగరంలోని సన్రైజ్ ఆసుపత్రిలో ఆర్థో డాక్టర్ మధుసూదన్ రెడ్డి ద్వారా చికిత్స పొంది స్వగ్రామం నాగపట్నం లోని వారి స్వగృహానికి రావడం జరిగింది.వీరందరినీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి గురువారం సాయంత్రం పరామర్శించి, జరిగిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడికి వచ్చిన వారందరినీ పేరుపేరునా పలకరించారు. గాయపడ్డ వారందరూ త్వరితగతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మైదుకూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గంగిరెడ్డి నాగిరెడ్డి, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి ముత్తూరు వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి యువజన విభాగం ఖాజీపేట మండల అధ్యక్షుడు ముత్తూరు రమణ, వైఎస్ఆర్సిపి నేతలు ములపాకు మునిరెడ్డి, ములపాకు చిన్న మునిరెడ్డి, ములపాకు లక్ష్మీ స్వామి రెడ్డి, పెద్ద పోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న వనపర్తి జిల్లా పీఆర్వో ను అభినందించిన జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్, ఐపీఎస్.

**వనపర్తి జిల్లా**



పోలీసు ప్రతిభ సమాచారం సమయానికి, సమర్థంగా చేరవేయడం మీ శక్తి %-%ఎస్పీ మీ రాత ప్రజల్లో విశ్వాసం పెంచి పోలీసు ప్రతిష్ట పెరగాలి ప్రతిభకు గుర్తింపు -సేవకు గౌరవం పిఆర్వో డీజీపీ చేతులమీదుగా అందుకున్న ప్రశంస పత్రం .లిహైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్ లోమూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది.
ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, ఐపీఎస్ శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్. రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఐపీఎస్. చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నందున గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పిఆర్వో రాజా గౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పీఆర్వో ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలు కావాలి. ప్రతి సంఘటనలో పోలీసుశాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం" అని ఎస్పీ అన్నారు.

## డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్13 :**



పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డు నందు తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు "అక్టోబర్ 14" న బాలల దినోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా ముందుగా తిరుమల ఆక్సిఫోర్డ్ స్కూల్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు అధ్యక్షతన స్కూల్ ప్రిన్సిపాల్ పి. నరేష్ ప్రోత్సాహంతో "ఫెవిక్రైల్ హాబీ ఐడియాస్" వారు బి. వెంకటేష్ మరియు పి. హరిబాబు ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.

బాలల దినోత్సవం సందర్భంగా తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు ఆర్ట్ టీచర్ షేక్ ఫర్హా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు నాగ అనూహ్య, అభిషేక్, సరన్య, అఖిల్, రామిరెడ్డి, రాజశేఖర్, మరియు ఉదయ కీర్తి, విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ పి.నరేష్ చేతుల మీదగా షీల్డ్స్ మరియు మెడల్స్ అందజేయడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ, బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మరింతగా రాణించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో ఉండాలని చెప్పి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. ఈ ప్రోగ్రాం ఇంతటి విజయవంతం కావడానికి కృషి చేసినటువంటి తిరుమల ఆక్స్ఫర్డ్ ఆర్ట్ టీచర్ షేక్ ఫర్హా ను అభినందించారు.

## సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఆదేశాలమేరకు వీధి కుక్కల నివారణలో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలి.. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కల బెడద నుండి ప్రజలను రచించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం..

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



సుప్రీంకోర్టు వీధి కుక్కల కాటుతో ప్రజలను, విద్యార్థులను కాపాడేందుకు పలు అంశాలను, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఈరోజు పురపాలక సంఘం కార్యాలయంలో పలు ప్రభుత్వ,, ప్రైవేటు సంస్థలు,శాఖలతో పాటు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో,పాఠశాలలకు సంబంధించిన ప్రతినిధులతో పాటు శానిటేషన్ అధికారులు,పశుసంవర్ధక శాఖ డాక్టర్ ఎస్.సి. వెంకట సుబ్బారెడ్డి సాయి సంచాలకులు తోపాటు మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇదివరకు కొన్ని రాష్ట్రాల నుండి కుక్కల ద్వారా ప్రజలను రక్షించాలని పలు రాష్ట్రాల నుండి సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రజలు కోరినటువంటి నేపథ్యంలో సుప్రీంకోర్టు సుదీర్ఘ చర్చల అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రాలలో జంతు ప్రేమికులను దృష్టిలో ఉంచుకొని కుక్కల ద్వారా ప్రజలపై జరుగుతున్న దాడులను ఏ విధంగా రూపుమాపాలి వాటిని ఏ విధంగా సంరక్షిస్తూ ఎలాంటి కార్యక్రమాల ద్వారా వీధి కుక్కల దాడుల నుండి ప్రజలు రక్షించే కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వీధి కుక్కల దాడులలో ప్రజల ప్రాణాలు పోతున్నందువల్ల, వీధి కుక్కల దాడులలో చాలామంది రాబిస్ బారిన పడి ప్రాణాంతక ర్యాబిస్ వ్యాధులతో జీవితాంతం బాధపడుతున్నారని ఈ నేపథ్యంలో వీధి కుక్కలను పట్టుకుని పోయి వాటి శస్త్ర చికిత్స అందులో భాగంగా రూల్స్ ఏవైతే ఉన్నాయో స్త్రైన్ ఆన్ కంట్రోల్స్,ఎ.బి.సి ఆపరేషన్స్, ఏ.ఆర్.వి కి సంబంధించిన విషయాలను ఏ విధంగా అమలు చేయాలో అనేటువంటి అంశాలను సుప్రీంకోర్టు సుదీర్ఘ చర్చల అనంతరం ఇచ్చిన ఆదేశాలను విడతలవారీగా అమలుపచ్చే విధంగా వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టాలి విషయాలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అందరితో చర్చించి వాటిపై తమ పురపాలక సంఘం నుండి సహాయ సహకారాలను అందించేందుకు పురపాలక సంఘం నుండి సిద్ధంగా ఉన్నామని తమకు అందరూ కూడా సహకరించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న.వీధి కుక్కల పోషణ వీధి కుక్కలు వాటిని పాఠశాల ప్రాంగణాల్లో లేకుండా చూసుకోవడం అంటే మిగిలిన కూరలు అన్నము ఫుడ్ ఐటమ్స్ వారి పాఠశాల ప్రాంగణంలో లేకుండా చేసుకోవడం వారు ఒక నోడల్ అధికారిని నియమించుకొని పురపాలక సంఘ తో సమన్వయం చేసుకొని నిరంతరం మున్సిపాలిటీ వారు కూడా పాఠశాలలను తనిఖీ చేస్తూ సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు వీధి కుక్కలు పశువులపై నిరంతరం నిబంధనలు పాటించాలని రెండు వారాల లోపల వాటి ప్రహరి గోడలు లేదా మెస్సులు వేయించుకొని వీధి కుక్కలు పాఠశాల ప్రాంగణంలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.

## కుందూ పాత వంతెన పునరుద్ధరణ పనులు ప్రారంభించాం

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పాత కుందు నది వంతెన ప్రస్తుత స్థితిని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డిఓ విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ శేషన్నలతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఌఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికే నూతన వంతెన నిర్మాణానికి భూసేకరణ నిధులు విడుదల చేసిందన్నారు. కొత్త వంతెన పూర్తవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని... అంతవరకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పాత వంతెనను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వంతెన సామర్థ్యాన్ని పెంచేందుకు బిటుమినస్ (బిటి) లేయర్ వేసి, వంతెనకు ఇరువైపులా ఇనుప రైలింగులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ పనులు వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. వంతెన దృఢతను దృష్టిలో ఉంచుకుని, తాత్కాలికంగా స్కూల్ బస్సులు, అంబులెన్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, రైతుల ట్రాక్టర్లు మాత్రమే ఈ వంతెన మీద వెళ్లేలా అనుమతిస్తామన్నారు. భారీ వాహనాలను మళ్లించే చర్యలు ఇప్పటికే ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. కొత్త వంతెన పనులు పూర్తి అయ్యేంత వరకు పాత వంతెన వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అధికారులు సూచించిన నియమాలను తప్పక పాటించాలని కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఌఅంతకుముందు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయ అవసరమైన కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం కోసం ఆ స్థలాలను ఉపయోగించే అవకాశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## మైనర్ డ్రైవింగ్ వలన ప్రమాదాలను అరికట్టడం,మరియు ప్రజలలో రోడ్డు భద్రతా అవగాహనను పెంపొందించడమే లక్ష్యం......

### నంద్యాల జిల్లాలో ఇప్పటివరకు 607 మైనర్ల కు జరిమాన విధింపు

### మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు/సంరక్షకులే బాధ్యత వహించాలి....

### జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



మైనర్ డ్రైవింగ్ వలన ప్రమాదాలను అరికట్టడం,మరియు ప్రజలలో రోడ్డు భద్రతా అవగాహన కలిపించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది ప్రతి ఆదివారం స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ ల పరిధులలో అన్ని ప్రధాన జంక్షన్లు, స్కూల్ జోన్‌లు మరియు నివాస ప్రాంతాలలో ఈ డ్రైవ్‌లు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల సమయంలో, ద్విచక్ర వాహనాలు మరియు తేలికపాటి మోటారు వాహనాలను నడుపుతున్న మైనర్ రైడర్లు/డ్రైవర్లను గుర్తించడంపై దృష్టి సారించారు.జనవరి 2025 నుండి ఇప్పటి వరకు (12.11.2025) మైనర్ డ్రైవర్లు/రైడర్లపై రూ.30,35,000/- జరిమానాతో మొత్తం 607 కేసులు నమోదు చేయబడ్డాయి.ఇందులో నంద్యాల ట్రాఫిక్ పోలీసు అధికారులు మైనర్లకు/వారి తల్లిదండ్రులకు అదికంగా కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు జరిమానాలు విదించడం జరిగింది.ఈ సంధర్భంగా పోలీసు అధికారులు మైనర్ల తల్లిదండ్రులు మరియు సంరక్షకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. కౌన్సెలింగ్ సెషన్‌లు మైనర్‌లను డ్రైవింగ్ చేయడానికి అనుమతించడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కులు మరియు రహదారి భద్రతా ప్రమాదాల గురించి తెలియజేయడం జరిగింది.

ఇవి మళ్ళీ పునరావృతం కాకుండా ఉండటానికి విద్యా సంస్థల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అవగాహన కల్పించడానికి ముఖ్యమైన జంక్షన్లు మరియు పాఠశాల ప్రాంగణాలలో బ్యానర్లు మరియు పోస్టర్‌లను ప్రదర్శించారు.

మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే 5000/- జరిమాన విధించడం జరుగుతుందన్నారు.

రోడ్డు క్రమశిక్షణ మరియు తల్లిదండ్రుల బాధ్యతను మెరుగుపరచడానికి ఈ చొరవ దోహదపడింది. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల నిరంతర కార్యకలాపంగా అమలు మరియు అవగాహన డ్రైవ్‌లు కొనసాగుతాయి.పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలలో తదుపరి కౌన్సెలింగ్ సెషన్‌లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రచారాన్ని నంద్యాల జిల్లా వ్యాప్తంగా మరింతగా విస్తరించనున్నారు.ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి. కావున ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని కోరుకోవడం తోపాటు ఇవన్నీ ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కోసమేనని గుర్తించి పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## నరసరావుపేట లో ఎమ్మార్పీఎస్ ముఖ్యుల సమావేశం

ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 13 :**



నరసరావుపేట పట్టణం టౌన్ హాల్లో నవంబర్ 17న చలో ఢిల్లీ, దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా జిల్లా, అధ్యక్షులు %మీన్రా% కనుమూరి కోటేశ్వరావు మాదిగ చిరుగూరి నాగరాజు మాదిగ %వీ=ూా% నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి, మల్లవరపు బాబు మాదిగ %మీన్రా %పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వీళ్ళు హాజరై మాట్లాడుతూ,సీజే పై జరిగిన దాడికి నిరసనగా విశ్వాసాలు, ధర్మాల పేరుతో విద్వేషాన్ని నింపుకొని రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించకుండా చేస్తున్న దాడులు, జరుగుతున్న వివక్షతను ఎదుర్కోవడం కోసం ఈనెల 17న జరిగే ఛలో ఢిల్లీకి తరలిరావాలి వారు పిలుపునిచ్చారు. ఏ ఢిల్లీలో దాడి జరిగిందో, ఎక్కడైతే అవమానం చేశారో అక్కడే ఆత్మగౌరవ ప్రదర్శన చేద్దాం.. దాడి జరిగిన తర్వాత స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు తమ స్వతంత్రతను కోల్పోయి మౌనం వహిస్తున్న తరుణంలో న్యాయం కోసం, మన ఆత్మగౌరవం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం, న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని నిలబెట్టడం కోసం దేశం మొత్తం మనవైపు చూసేలా పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు.మహాజన నేత , %వీ=ూా% అధినేత మన మందకృష్ణన్న పిలుపునందుకొని దేశంలో రాజ్యాంగం ప్రబోధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, లింగ సమానత్వాన్ని కోరుకునే శక్తులకు ఒక దిక్సూచిలా కనపడేలా చేద్దాం రండి ఢిల్లీకి యువతరాన్ని వెంటబెట్టుకుని రండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు మాదిగ, పల్నాడు జిల్లా జిల్లా %మీన్రా% అధికార ప్రతినిధి, రమేష్ మాదిగ, మక్కిన పుట్టయ్య మాదిగ %ఎంజూ% రొంపిచర్ల మండల ఇన్చార్జి బూదాల కిరనో మాదిగ %వీ=ూా% పట్టణ ప్రధాన కార్యదర్శి చరణ్ మాదిగ %వీ=ూా% పట్టణ టౌన్ అధ్యక్షులు చిట్టి మాదిగ మరిదాసు మాదిగ పట్టెపు కొండా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు , కష్టపడిన వారికి టీడీపీలో సముచిత స్థానం

మండల , క్లస్టర్ ,యూనిట్ , గ్రామ బూతు కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి పార్టీలో ఎల్లప్పుడూ సముచితమైన గుర్తింపు లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. నంద్యాల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నియోజకవర్గ టీడీపీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు మరియు మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇటీవల టీడీపీ అధికారం లోకి రావడానికి పార్టీ అమలు చేసిన (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. "క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ వ్యవస్థ చాలా బాగా పని చేసిందని. పార్టీ కోసం రోజువారీగా కష్టపడిన నిజమైన యోధులు ఈరోజు ఇక్కడ ప్రమాణస్వీకారం చేస్తున్నారని. ఇది కేవలం పదవి కాదు, పార్టీ పట్ల వారి నిబద్ధతకు దక్కిన గౌరవం" అని అన్నారు . పదవులు దక్కిన వారికే కాకుండా, పదవులు రాని కార్యకర్తలకు కూడా మంత్రి కీలక సందేశం అందించారు. "ఎవరికి పదవులు వచ్చినా, రాకపోయినా ఎవరూ నిరాశ పడకూడదని . పార్టీలో అందరూ సమానమే. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. మనందరి లక్ష్యం ఒకటేరాష్ట్రాభివృద్ధి మరియు పార్టీ బలోపేతం" అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త సహకారం పార్టీకి అత్యంత ముఖ్యమని తెలిపారు . అలాగే కార్యకర్తలందరూ తమ భేదాభిప్రాయాలను పక్కన పెట్టి, రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం కావాలని మంత్రి ఫరూక్ సూచించారు. "మన ముందున్న తక్షణ లక్ష్యం రాబోయే స్థానిక ఎన్నికలన్నారు . టౌన్ మరియు ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో మన అభ్యర్థులను గెలిపించడానికి అందరూ కలసికట్టుగా, సమన్వయంతో కృషి చేయాలని. స్థానిక ఎన్నికల్లో మన విజయం, భవిష్యత్తులో పార్టీకి మరింత బలాన్నిస్తుంది" అని దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నూతనంగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ కమిటీ సభ్యుల చేత పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామని ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొట్టాల శివ నాగిరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , గోస్పాడు సొసైటీ చైర్మన్ వీర సింహారెడ్డి , కౌన్సిలర్ నాగార్జున , టిడిపి సీనియర్ నాయకులు బాలిశ్వర్ రెడ్డి మరియు నంద్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ మరియు యువ టీడీపీ నాయకులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతింటి కలను సహకారం చేసుకున్న గిత్తల పసాద్

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గల ఎస్సీ కాలనీలో గిత్తల ప్రసాద్ అను యువకుడు సొంతింటి కలను సాకారం చేసుకున్నట్లు ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప తెలియజేశారు. టిడిపి యువనేత ఎస్సీ కాలనీ బూతు కన్వీనర్ గిత్తల రాజు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ శిరివెళ్ల మండల టిడిపి అధ్యక్షులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప గృహ నిర్మాణ శాఖ ఏ ఈ యోగి ఆదిత్యనాథ్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖుల చేతుల మీదుగా నూతన గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ధనవంతులు అయినా పేదవాడు అయినా సొంతింటి కలలు సహకారం చేసుకునేందుకు ఎంతగానో కలలు కంటారని ఆ కలలను నిజం చేసుకునేందుకు కృషి పట్టుదలతో సాధించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మరియు బిసి ఫీదా హుస్సేన్, తెలుగు లింగమయ్య ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉద్యమ నేత అందె శ్రీకి ఘన నివాళులు


**పొన్నూరు, ఉదయం న్యూస్, నవంబర్ 13 :**

గుంటూరు జిల్లా పొన్నూరులో సాహిత్య శిల్పి నంది అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమ నేత అందే శ్రీ కి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు ఘన నివాళులు అర్పించారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించి , మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను విరమించుకోకపోతే ఆమరణ దీక్షలు ,

విద్యార్థుల సమస్యలకై పోరుబాట సాగిస్తాం.:- విద్యార్థి సంఘాలు.

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు-రీయింబర్స్‌మెంట్ , స్కాలర్ షిప్పులను విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘీక సంక్షేమ హాస్టళ్ల మెస్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని,ప్రభుత్వం మూతబడిన సంక్షేమ హాస్టళ్లను తిరిగి ప్రారంభించాలని,ప్రతి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతకు బీసీ ఎస్సీ ఎస్టీ,మైనారిటీ స్టడీసర్కిల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ నేడు నంద్యాలలోని స్థానిక పద్మావతి నగర్లోని జ్యోతిరావు పూలే విగ్రహం సర్కిల్ సెంటర్లో విద్యార్థి , ప్రజా సంఘాలు భారీ నిరసన తెలియజేశారు.కార్యక్రమంలో ఆర్వీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు , గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్రనాయక్ , డెమొక్రటిక్ విద్యార్థి , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేక్ రియాజ్ మాట్లాడారు తదితరులు మాట్లాడారు.

# అలాంటి వారిపై పీడీ యాక్ట్..

**ఏపీ:** ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా సహా ఎరువుల అక్రమ నిల్వ, సరఫరాకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఎరువులు లభ్యత, సరఫరాపై సమీక్ష నిర్వహించిన ఆయన.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మవద్దని కోరారు. అందుబాటులో యూరియా ఉందని.. కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు.

అక్రమంగా తరలించే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. ఎరువులు సరఫరా, పంపిణీపై ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్.. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్న నాదెండ్ల మనోహర్.. ఏలూరు జిల్లాలో యూరియా సరఫరా, నిల్వలపై వాస్తవాలు తెలుసుకునేందుకు సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. యూరియా విషయంలో వైసీపీ అబద్దాలు ప్రచారం చేస్తూ.. రైతుల గుండెల్లో అలజడి రేపేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతుల సమస్యను రాజకీయ కోణం నుంచి చూస్తూ విషప్రచారం చేస్తున్నారన్న నాదెండ్ల మనోహర్.. వైసీపీ నేతలకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే వైసీపీ ప్రభుత్వం హయాంలో కొన్న ధాన్యానికి ఎందుకు సొమ్ము చెల్లించలేదని ప్రశ్నించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారానికి రాగానే రైతులకు ధాన్యం బకాయిలను చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ లబ్ది కోసం వైసీపీ కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతాంగానికి భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకు 33,762 మెట్రిక్ టన్నులకు గాను 32,757 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ఉద్యాన పంటలైన పామాయి ల్, పత్తి మిర్చి రైతులు ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చా రు. ఖరీఫ్ సీజన్ తరహాలోనే ఉద్యాన పంట లకు కూడా సరైన సమయానికి ఎరువులు అందిస్తామన్నారు. యూరియా పంపిణీ కోసం ఏలూరు జిల్లాలో 530 పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశామన్న నాదెండ్ల మనోహర్..అక్రమంగా ఎరువుల తరలింపు అడ్డుకునేందుకు 22చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

# ప్రేమ కోసం టవరెక్కాడు..



**గుంటూరు:** జిల్లా తెనాలి సమీపంలోని పాండురంగ పేటలో అశోక్ అనే యువకుడు సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. సోమవారం మద్యం మత్తులో సెల్‌టవర్ ఎక్కి అశోక్ హడావిడి చేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని నగుళ్ల గ్రామానికి చెందిన అశోక్.. కొన్నేళ్ల క్రితం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తెనాలి వచ్చి.. తాపీ పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిరపడ్డాడు. ఇదే ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ సోమవారం సెల్‌టవర్ ఎక్కాడు. తాను ప్రేమించిన అమ్మాయిని తీసుకొస్తేనే.. కిందికి దిగుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. స్థానికులు అతడికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. తాను ప్రేమించిన బాలికతో కనీసం ఫోన్లో అయినా మాట్లాడించాలని డిమాండ్ చేశాడు. ఈ లోపల స్థానికులు త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఎంత చెప్పినా వినలేదు. ఇంతలో ఓ పెద్దావిడ.. కిందికొస్తే అమ్మాయినిచ్చి పెళ్లిచేస్తానంటూ అశోక్‌ని నమ్మించింది. చివరికి మూడు గంటల హైడ్రామా అనంతరం అందరూ బతిమలాడడంతో అశోక్ కిందకి వచ్చాడు. ఆ తర్వాత బాలిక బంధువులు, స్థానికులు కలిసి అశోక్‌ని చితక్కొట్టారు. పోలీస్ కానిస్టేబుల్ ఎంత అడ్డుకున్నా స్థానికులు ఆగలేదు. మొత్తానికి అక్కడి నుంచి అశోక్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

# పలువురు ఐఏఎస్‌ల బదిలీ..

**ఏపీ:** ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియమితులయ్యారు. టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ గతం లోనూ పనిచేశారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఉన్న శ్యామలరావును బదిలీ చేసిన ప్రభుత్వం.. ఆయన స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్‌ను టీటీడీ ఈవోగా మరోసారి నియమించింది. శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్ నియమితులయ్యారు. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. ఇక పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు నియమితులయ్యారు. కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను నియమించారు. రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌ను ప్రభుత్వం నియమించింది. మొత్తం 11 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. మరోవైపు ఐఏఎస్ అధికారుల బదిలీలపై ఏపీ ప్రభుత్వం గతకొన్ని రోజులుగా కసరత్తు జరిపింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు.. స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షించారు. మంచి పనితీరు కనబరిచిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బదిలీల నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ బదిలీలు చేపట్టింది. అప్పట్లో టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ ను నియమించింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల పాటు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ కొనసాగారు. ఆ తర్వాత బదిలీ కాగా.. ఇప్పుడు మరోసారి అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టనుండటం విశేషం.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రొఫెసర్‌పై విద్యార్థి కత్తితో దాడి..

**నూజివీడు:** ఎంటెక్ చదువుతున్న విద్యార్థి వినయ్ ఇవాళ పరీక్షకు హాజరయ్యారు. అయితే సదరు విద్యార్థి ల్యాబ్‌కు సరిగా రావడం లేదని ప్రొఫెసర్ గోపాలరాజు ప్రశ్నించారు.. ఆ విద్యార్థిని పరీక్షకు అనుమతించకపో వడంతో.. ఆ కోపంలో విద్యార్థి ప్రొఫెసర్‌పై కత్తితో దాడి చేశాడు.. అనంతరం హాస్టల్‌లోకి పారిపోయాడు.

వెంటనే సిబ్బంది, విద్యార్థులు ప్రొఫెసర్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఎంటెక్ డిపార్ట్‌మెంట్ ఇంఛార్జ్‌గా ఉన్నారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు. ప్రొఫెసర్‌పై దాడి చేసిన విద్యార్థిని వెంటనే పట్టుకున్నారు.. అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాలరాజుపై విద్యార్థి కత్తితో దాడి ఘటనతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఉద్రిక్తంగా మారింది.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు గేట్-2026 పరీక్ష గురించి అవగాహన కల్పించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో ఒక సెమినార్ నిర్వహించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్ ఎగ్జామ్ సెల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీకి చెందిన



మణిమోహన్ త్రినాథ్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. గేట్ పరీక్ష యొక్క ప్రాముఖ్యతను, దాని ద్వారా కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

గేట్ పరీక్ష నిర్మాణం, సిలబస్ గురించి మణిమోహన్ త్రినాథ్ విద్యార్థులకు తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి గొప్ప సంస్థల్లో చదవడానికి, ప్రభుత్వ ఉద్యోగాలకు గేట్ స్కోర్ చాలా ముఖ్యమని ఆయన అన్నారు. గేట్ పరీక్షకు ఎలా సిద్ధం కావాలో కూడా ఆయన వివరించారు. గేట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఒక మాక్ పరీక్షను నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు తమ సన్నద్ధత స్థాయిని తెలుసుకోవచ్చు. అంటే, తాము ఎంతవరకు సిద్ధంగా ఉన్నామో తెలుసు కోవడానికి ఇది ఉపయోగపడుతుంది అంటున్నారు.

# వైఎస్సార్ మనవడి పొలిటికల్ ఎంట్రీ..

**ఏపీ:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?.. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారా?..ఇంటి దగ్గర అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్న తర్వాతే రాజారెడ్డి కర్నూలు ఉల్లి మార్కెట్‌కు వచ్చారనే చర్చ జరుగుతోంది. షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఖాయమంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. వైఎస్ రాజారెడ్డి తల్లి షర్మిలతో కలిసి అమ్మమ్మ విజయమ్మ దగ్గరకు వెళ్లారు. అమ్మమ్మ ఆశీర్వాదం తీసుకుని కర్నూలు పర్యటనకు బయల్దేరినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రాజారెడ్డి, షర్మిలలు వైఎస్ విజయమ్మను కలిసి బయటకు వచ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. విజయమ్మ బయటకు వచ్చి మరీ షర్మిల, రాజారెడ్డికి వీడ్కోలు పలికి వెళ్లారు. షర్మిల తల్లి విజయమ్మను హత్తుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో రాజకీయ అరంగ్రేటం చేయనున్నట్లు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీపై షర్మిల స్పందించారు.. కర్నూలు మార్కెట్‌లో పర్యటించిన సమయంలో అవసరమైనప్పుడు తన కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని క్లారిటీ ఇచ్చారు.

వైఎస్ షర్మిల ఇవాళ కొత్త బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చారు. అక్కడ రైతుల్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లి రైతుల పంటకు మద్దతు ధర ప్రకటించే వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. క్వింటా ఉల్లిగడ్డకు రూ.600 కూడా ధర లేదన్నారు షర్మిల. గతేడాది క్వింటా ఉల్లి రూ.4500 ఉందన్నారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రూ.1200కు కొంటున్నామని చెబుతోందని.. కానీ రైతులు ఎందుకు రూ.600కే అమ్ముకుంటున్నారో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రైతు దగ్గర కూడా రూ.1200కు కొనడం లేదని.. ప్రభుత్వం క్వింటా ఉల్లిని రూ.2400కు కొనాలన్నారు. ప్రభుత్వం కొంటున్నామని చెబుతున్న ధరలకు, రైతులు అమ్ముతున్న ధరలకు తేడా ఉందన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఇద్దరు రైతులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు.



# తీరనున్న ట్రాఫిక్ కష్టాలు.. అక్కడ అండర్‌పాస్ నిర్మాణం..

**విశాఖ:** రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన విషయంలో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కేంద్ర సహకారంతో ఓ వైపు జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తూనే.. రాష్ట్ర రహదారుల అభివృద్ధి మీద కూడా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే విశాఖవాసుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖలోని ఎన్ఏడీ నుంచి ఎయిర్‌పోర్టు మార్గంలో కొత్తగా అండర్‌పాస్ నిర్మించనున్నారు. 12.5 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ అండర్ పాస్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

వీఎంఆర్డీఏ ఈ అండర్‌పాస్ నిర్మాణం చేపడుతోంది. ఎన్ఏడీ – ఎయిర్‌పోర్టు కారిడార్ వెంట ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. 14 మీటర్ల వెడల్పు, 30 మీటర్ల పొడవు, 5.5 మీటర్ల ఎత్తుతో ఈ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తి అయితే భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు. కాకానినగర్, నావల్ ఆర్మ్స్ డిపో రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉండదని.. ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని చెప్తున్నారు. ఈ అండర్‌పాస్‌కు రెండు వైపులా సర్వీస్ రోడ్లు, ఫుట్ పాత్ కూడా నిర్మించనున్నారు. శంకుస్థాపన సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గణబాబు.. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ఈ చుట్టుపక్కల ప్రాంతాలవాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయన్నారు. అలాగే అనుసంధానం కూడా మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత మెట్రో రైల్ ప్రాజెక్టు రూట్‌కు అనుగుణంగా అండర్‌పాస్ డిజైన్ ఉందని ఎమ్మెల్యే వివరించారు. జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా అండర్ పాస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో వీఎంఆర్డీఏ నిధులతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు దీనికి సమీపంలో చేపట్టిన రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్.. ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

# కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. ఈ జిల్లాల్లో భారీ వానలు..



**ఏపీ:** వాసులకు ముఖ్య గమనిక.. రాష్ట్రంలో మంగళవారం భారీ వర్షాలు కురవనున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పొలాల్లో పనిచేసే కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌వాసులకు అలర్ట్.. రాష్ట్రంలో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షం కురిసే సమయంలో చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి అత్యధికంగా విశాఖ జిల్లా పెందుర్తిలో 80.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68 మిమీ, గంధవరంలో 61.5 మిమీ, శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో 55మిమీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

మరోవైపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్తోంది. ముఖ్యంగా పిడుగులతో పాటు వానలు పడే సమయంలో బయట పనులు, కార్యక్రమాలు ఆపుకోవటం మంచిదని సూచిస్తోంది. అలాగే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే వ్యక్తులు, గొర్రెలు, పశువుల కాపరులు తమకు సమీపంలోని సురక్షితమైన భవనాలలోకి వెళ్లాలని సూచిస్తోంది. పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఒకవేళ ఇంట్లో ఉంటే తలుపులు మూసివేయాలని.. ఉరుముల శబ్దం ఆగిన 30 నిమిషాల తర్వాత వరకూ ఇంట్లోనే ఉండాలని సూచించింది. పిడుగులతో కూడిన వానలు పడుతుంటే చెరువులు, చెట్లు, టవర్ల కింద నిలబడరాదని సూచించింది. ఎలక్ట్రికల్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వాహనాలు, ఛార్జర్లు, ఫోన్లు వంటివి ఉపయోగించకపోవటం ఉత్తమమని సూచించింది. అలాగే పాడుబడిన భవనాలు, పొంగిపొర్లే వాగులు, కల్వర్టుల సమీపంలోకి వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

# 10 రోజుల్లో రాష్ట్రానికి 23,592 మెట్రిక్ టన్నుల యూరియా.!



**ఏపీ:** తెలుగు రాష్ట్రాల రైతులను ఇప్పుడు ప్రధానంగా ఇబ్బంది పెడుతున్న సమస్య యూరియా. సకాలంలో వర్షాలు కురిసినప్పటికీ, అవసరమైన మేరకు యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్‌కు అవసరమైన మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం వాస్తవాలు వేరేగా ఉంటున్నాయి. యూరియా, ఎరువుల కోసం సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద క్యూలైన్లు, రాత్రి వేళ జాగారాలు కూడా అక్కడక్కడా చోటుచేసుకుంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో యూరియా సరఫరా, తురకపాలెం మరణాలు, ఉల్లి కొనుగోళ్లు వంటి అంశాలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. రైతులకు యూరియా సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 23,592 మెట్రిక్ టన్నుల యూరియా మరో పది రోజుల్లోగా ఏపీకి రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో యూరియా సమస్య లేకుండా చూడాలన్న సీఎం.. ఎవరైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడ రేవుకు వస్తున్న నౌకలో ఏడు రేక్‌ల యూరియాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా జేపీ నడ్డాను చంద్రబాబు కోరారు. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వచ్చే రబీ సీజన్‌లోనూ రైతుకు యూరియా పంపిణీపై ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎరువులపై రైతులకు భరోసా అందించాలని చంద్రబాబు సూచించారు. మరోవైపు కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లపై సమీక్షించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర 1200 రూపాయలకు తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తగ్గితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందంటూ ఉల్లి రైతులకు ఊరట నిచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు తురకపాలెం వరుస మరణాలపైనా చర్చించిన చంద్రబాబు.. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.

# మైగ్రేన్, జ్వరం తగ్గుతుంది..





ఆయుర్వేదంలో ఎన్నో గొప్ప మూలికలు ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాంటి కొన్ని మూలికలతో టీ చేసుకుని తాగడం మంచిదని ఆయుర్వేద నిపుణుడు దీక్షా భావ్‌సర్ చెబుతున్నారు. ఆయన చెబుతున్న టీ ఏంటి. ఎలా తయారు చేయాలి. దీనిని తాగితే వచ్చే లాభాలు ఏంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. ట్యాబ్లెట్స్ బదులు కషాయం.. జ్వరం, తలనొప్పిగా ఉన్నప్పుడు చాలా మంది ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. కానీ, వీటి బదులు కషాయాలు వాడితే చాలా మంచిది. అలాంటి ఓ బెస్ట్ కషాయం గురించి ఇప్పుడు చూద్దాం. ఈ కషాయ తయారీకి ఏయే పదార్థాలు కావాలి, దీనిని ఎలా తయారు చేయాలో చూద్దాం.



గులాబీ రేకులు.. గులాబీ రేకులని చాలా మంది ఇష్టపడతారు. వీటిని వాసన చాలా బావుంటుంది. ఇవి జ్వరాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. మీ శరీర టెంపరేచర్‌ని తగ్గించడంలో గులాబీరేకులు ముందుంటాయి. ఇది ఫ్లూ టైమ్‌లో హ్యాపీ హార్మోన్స్‌ని విడదల చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అదనపు కార్టిసోల్‌ని తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ వైరల్ లక్షణాలు జలుబు, ఫ్లూ సీజన్‌లో వాడడం చాలా మంచిది. దీని వల్ల మంచి నిద్ర మీ సొంతమవుతుంది. థైరాయిడ్, ఒత్తిడి, నిద్రలేమి, వాపు, మొటిమలని దూరం చేస్తుంది.

కరివేపాకు.. వంటల్లో కరివేపాకుని ఎక్కువగా వాడతాం. ఇది ఔషధ గుణాలను కలిగి ఎన్నో సమస్యలని దూరం చేస్తుంది. ఇది జ్వరం, అతిసారం, విరోచనాలు, వికారం, వాంతులు, రక్తహీనత, మధుమేహం, హార్మోన్ల బ్యాలెన్స్ సరిచేస్తుంది.

ధనియాలు.. ధనియాల నీటిని తాగడం వల్ల వైరల్ ఫీవర్ లక్షణాల నుండి రిలాక్స్ అవ్వొచ్చు. ఇమ్యూనిటీని మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల మీ టెంపరేచర్‌ని తగ్గిస్తుంది. జీవక్రియని పెంచుతుంది. తలనొప్పి, వాపుని తగ్గిస్తుంది.

# యాంటీబయాటిక్ వాడుతున్నారా..?





బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వైద్యులు యాంటీబయాటిక్స్‌ను ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. యాంటీబయాటిక్ మెడిసిన్స్ బ్యాక్టీరియాన్ని నాశనం చేయడానికీ, వాటి పెరుగుదలను ఆపడానికి సహాయపడతాయి. గొంతు ఇన్ఫెక్షన్స్, యూటీఐ, న్యుమోనియా వంటి అనారోగ్యాలతో పోరాడటానికి యాంటీబయాటిక్స్ సహాయపడతాయి. అయితే యాంటీబయాటిక్స్ వాడితే అతిసారం, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు ఎదురవుతాయి. యాంటీబయాటిక్స్ వాడేప్పుడూ ఈ సమస్యలను నివారించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. యాంటీబయాటిక్ మెడిసిన్ తీసుకుంటున్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకోవాలో డాక్టర్ వరలక్ష్మి తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో వివరించారు. అనారోగ్య సమయంలో జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉంటుంది. ఆహారం జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని బాగా ఉడికించిన ఆహారం తీసుకోండి. అలాగే, ఆహారం వేడిగా తీసుకుంటే.. త్వరగా జీర్ణ అవుతుందని డాక్టర్ వరలక్ష్మి అన్నారు. యాంటీబయాటిక్స్ వాడుతున్నప్పుడు.. కిచిడీ వంటి సాదా ఆహారం తీసుకుంటే మంచి.

మజ్జిగా తాగండి.. భోజనం చేసిన తర్వాత మజ్జిగ తాగితే జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. ఇది మీ ప్రేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది, మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగులలో మంచి బ్యాక్టీరియా అభివృద్ధికి సహాయపడతాయి.మజ్జిగలో 1 చిటికెడు ఉప్పు, అర టీస్పూన్ జీలకర్ర పొడి, చిటికెడు గరంమసాలా వేసుకుని తాగండి. ఇలా చేస్తే.. యాంటీబయాటిక్స్ కడుపుపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపవు.

ఆకలి వేసినప్పుడే తినండి.. యాంటీబయాటిక్స్ మీ ఆకలిని తగ్గిస్తాయి. కాబట్టి, మీకు ఆకలిగా అనిపించినప్పుడే తినండి. ఆకలి పెరగాలంటే గోరువెచ్చని నీరు తాగి నెమ్మదిగా నడవాలి. ఇది మీ ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.

సూప్ తాగండి.. సూప్‌లు మృదువుగా ఉంటాయి, దీంతో త్వరగా జీర్ణం అవుతాయి. శరీరం వాటిని సులభంగా గ్రహిస్తుంది. మీరు కూరగాయల సూప్, బియ్యం గంజి, పెసర పప్పు సూప్ వంటివి చేసుకుని తినండి. ఇవి సులభంగా జీర్ణం అవుతాయి. వికారం కూడా తగ్గుతుంది. ఆరోగ్యం బాలేనప్పుడు.. హైడ్రేట్‌గా ఉండటం చాలా ముఖ్యం. ఇది మీ శరీరం ఇన్‌ఫెక్షన్‌తో పోరాడటానికి, మీ మందులు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే యాంటీబయాటిక్స్ జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం చూపకుండా రక్షిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజుకు 8 గ్లాసుల నీళ్లు తప్పక తాగాలి.

# ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయ్..!



చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉండ దు. అయితే, చాలామంది అమ్మాయిలు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బందిపడూ తూ ఉంటారు. సెబమ్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, జన్యుపరమైన కారణాలు, వృద్ధాప్యం వంటి కారణాల వల్ల చర్మం ఉపరితలంపై ఓపెనింగ్స్ పెద్దవి కావచ్చు. ఓపెన్ పోర్స్ కారణంగా మొటిమలు, వైట్‌హెట్స్, బ్లాక్‌హెడ్స్, బ్రేక్‌అవుట్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఓపెన్ పోర్స్‌ను పూర్తిగా తగ్గించలేనప్పటికీ.. వీటిని కవర్ చేయడానికి కొన్ని ఎఫెక్టివ్ హోంరెమిడీస్ సహాయపడతాయి.



ముల్తానీ మట్టి.. ముల్తానీ మట్టి ఓపెన్ పోర్స్‌ను కవర్ చేయడానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది చికాకు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యల నుంచీ ఉపశమనం అందిస్తుంది. ఇందులోని సహజ శీతలీకరణ గుణాలు చర్మాన్ని శాంతపరు స్తాయి, చర్మంలోని అధిక నూనెను గ్రహిస్తుంది, పేరుకున్న మలినాలను తొలగిస్తుంది. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ముల్తానీ పట్టిలో రోజ్ వాటర్ కలిపి మృదువైన పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోండి. రోజ్ వాటర్ అందుబాటులో లేకుంటే, పెరుగు, టమాటా రసం కూడా ఉపయోగించవచ్చు. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయి.

శనగపిండి.. శెనగ పిండి దశాబ్దాలుగా దాని సౌందర్య ప్రయోజ నాలకు ప్రసిద్ధి చెందింది. ఇది అద్భుతమైన ఎక్స్‌ఫోలియంట్, క్లెన్సర్‌గా పని చేస్తుంది. చర్మం నుంచి అదనపు నూనెను



సమర్థవంతంగా తొలగిస్తుంది. శనగపిండిలో పెరుగు, ఆలివ్ నూనెతో మిక్స్ చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి, వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. ఫేస్ ప్యాక్‌ని తీసివేసిన తర్వాత మీ ముఖంపై కొన్ని ఐస్ క్యూబ్‌లను సున్నితంగా రుద్దండి.

ఐస్ క్యూబ్స్.. ఓపెన్ పోర్స్ తగ్గించడానికి ఐస్ క్యూబ్స్ ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. శుభ్రమైన క్లాత్ తీసుకుని దానిలో ఐస్ క్యూబ్ వేసి చుట్టండి. వీటితో 15-30 సెకన్ల పాటు సున్నితంగా రుద్దండి. చల్లని ఉష్ణోగ్రత రక్త నాళాలను సంకోచించడానికి హాయపడతాయి, చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. తద్వారా మీ రంధ్రాలు చిన్నవిగా కనిపిస్తాయి. ఇది చర్మానికి రిఫ్రెష్, టోనింగ్ ప్రభావాన్ని అందిస్తుంది. ఓట్స్ చర్మపు చికాకు, దురదను తగ్గిస్తుంది. ఇవి ఓపెన్ పోర్స్‌ను తగ్గించడానికి సహాయపడ తాయి. ఓట్స్‌ను మెత్తగా పొడి చేసి, దానిలో నీళ్లు, తేనె వేసి పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. అరగంట తర్వాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వాతా మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

# ఒత్తిడి తగ్గుతుంది... ఇమ్యూనిటీ పెరుగుతుంది..!

మూన్ మిల్క్ పేరు మీరు ఎప్పుడైనా విన్నారా..? మూన్ మిల్క్ అంటే లేటెస్ట్ ట్రెండ్ అనుకుంటారేమో.. కానీ ఇది పురాతనమైన ఆయుర్వేద పానీయం. మూన్ మిల్క్ వాత, పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. అసలు మూన్ మిల్క్ అంటే ఏమిటి? దీన్ని ఎలా తయారు చేస్తారు, దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

మూన్ మిల్క్ అంటే.. మూన్ మిల్క్‌ను ప్రత్యేకంగా ఆవు పాలతో తయారు చేస్తారు. మీకు కావాలంటే.. బాదం, సోయా, ఓట్స్ పాలతోనూ తయారు చేసుకోవచ్చు. ఈ పాలలో దాల్చినచెక్క, ఏలకులు, పసుపు వంటి ఔషధ గుణాలు మెండుగా ఉండే ఆయుర్వేద మూలికలు ఉంటాయి. పసుపు, మూన్ మిల్క్‌కు అందమైన బంగారు రంగును ఇస్తుంది. అలాగే దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్ గుణాలు.. ఈ పాల సుగుణాలను మరింత పెంచుతాయి.

నిద్ర మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్.. నిద్రను ప్రోత్సహిస్తుంది,






ప్రశాంతమైన నిద్రను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పాలలో అమైనో యాసిడ్ ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరోటోనిన్, మూడ్-స్టెబిలైజింగ్ హార్మోన్, ఇది నిద్రకు కారణమైన మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే.. రాత్రి నిద్రపోయే ముందు ఈ పాలు తాగితే మేలు జరుగుతుంది.

ఒత్తిడి తగ్గుతుంది.. మూన్ మిల్క్‌లో ప్రసిద్ధ ఆయుర్వేద మూలికైన ఆశ్వగంధ ఉంటుంది. ఇది శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి, తద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మీకు స్ట్రెస్ ఎక్కువైతే.. మూన్ మిల్క్ ఎంతో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్‌లో అల్లం, పసుపు వంటి సుగంధ ద్రవ్యాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. వర్షాకాలం ఈ డ్రింక్ తాగితే.. మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవచ్చు.



# పార్టనర్‌పై కోపం రావడానికి ఇవే కారణాలు..




భార్యాభర్తల మధ్య గొడవలు, కోపాలు కామన్ దీనికి చాలా కారణాలు ఉంటాయి. అయితే, రెగ్యులర్‌గా కోపం రావడానికి ముఖ్య కారణాలు ఉంటాయి. వాటి వల్లే ఒకరిపై ఒకరు కోప్పడి వాదించుకుని దూరమవుతారు. అలాంటి సమస్యల్ని ముందుగానే గుర్తించి సరిదిద్దుకోవడం చాలా అవసరం.

ఎక్స్‌పెక్టేషన్స్.. మీ పార్టనర్ మీరు ఊహించినదాని కంటే తక్కువగా ఏమైనా చేస్తే వారిపై కోపం వస్తుంది. ముందు నుంచి అనుకున్నంతగా వారి అంచనాలను అందుకోకపోతే ఆ బాధతో మీపై కోపమొస్తుంది. అందుకే వారు మీ గురించి ఏమనుకుంటున్నారు. ఏం చేస్తే వారికి నచ్చుతుందో కనుక్కుని ఆ పనులు చేయడం మంచిది.



పరిష్కారం కాని గొడవలు.. ఏవైనా గొడవలు జరిగినప్పుడు అవి పరిష్కారమవ్వకపోతే వాటి కారణంగా మనోవేదన, ఆవేదన వస్తుంది. ఇదే ఎక్కువగా ఆలోచించి కొత్త సమస్యలకి దారి తీసి కోపం పెరుగుతుంది. కాబట్టి, ఏ గొడవలు ఆ టైమ్‌కే సాల్వ్ చేసుకోవడం మంచిది. చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద సమస్యలకి దారి తీస్తాయని గుర్తుపెట్టుకోండి.

ఇంపార్టెన్స్ ఇవ్వకపోవడం.. అదే విధంగా మీరు మీ పార్టనర్‌కి ఇంపార్టెన్స్ ఇవ్వకపోయినా వారికి మీపై కోపమొస్తుంది. దీని వల్ల ఒకరిపై ఒకరికి కోపమొస్తుంది. చిరాకు పెరుగుతుంది. మీ పార్టనర్ పక్కనే ఉన్నా కూడా వేరేవారిని పట్టించుకోవడం, వారిని చూడడం, ఇష్టపడడం, మాట్లాడడం వంటివి చేస్తే వీరికి చాలా కోపమొస్తుంది.



దూరంగా ఉన్నప్పుడు.. సాధారణంగా మానసికంగా, శారీరకంగా దూరం పెరిగిన పుడు ఇద్దరి మధ్య చాలా దూరం పెరుగుతుంది. అదే విధంగా, ఒకరిపై ఒకరికి కోపం కూడా వస్తుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. అందుకే మీ పార్టనర్‌కి రెగ్యులర్‌గా టచ్‌లో ఉండడం, ఫ్రెండ్స్‌లా కలిసి పనులు చేసుకోవడం చేస్తుండండి. ఈ కథనాలు ఆ వ్యక్తులు పంచుకున్న అనుభవాలను మాత్రమే తెలియజేస్తుంది. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# రక్తహీనతతో బాధపడుతున్నారా..



ఉదయం లేవగానే హెల్దీ ఫుడ్ తీసుకోవడం చాలా మంచిది. అందులో భాగంగానే డ్రై ఫ్రూట్స్ తినాలి. వీటిలో ముఖ్యంగా ఎండుద్రాక్షలో ఆరోగ్యానికి సంబంధించిన చాలా పోషకాలు ఉన్నాయి. వీటిని నిద్రలేవగానే ఖాళీ కడుపుతో తిని ఆ నీటిని తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

నానబెట్టిన ఎండుద్రాక్ష.. సాధారణంగా నానబెట్టిన ఎండుద్రాక్ష బాడీకి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు పోషకాలతో పాటు అనేక స్థాయిల్లో ఆరోగ్యాన్ని కాపాడే గుణాలు ఉన్నాయి. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

పొట్ట సమస్యలు దూరమవ్వడం.. మన రక్తంలో అసిడిటీ పెరగడం, శ్వాసకోశ వ్యవస్థలో అసిడిటీ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. కానీ, ఎండు ద్రాక్షని నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల బాడీకి పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా అందుతాయి. దీని వల్ల మన పొట్టలోని యాసిడ్స్ అదుపులో ఉండి కడుపుకి సంబంధించిన సమస్యలు దూరమవుతాయి.



టాక్సిన్స్.. బాడీలో టాక్సిన్స్ ఉండడం మంచిది కాదు. వీటిని లివర్ బయటకు పంపుతుంది. మారుతున్న జీవనశైలి, ఆహారం వల్ల కాలేయ పనితీరు ప్రభావితమవుతుంది. కాలేయం ఫెయిల్ అయితే కాలేయాన్ని తొలగిస్తారు. అలా కాకుండా ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు హెల్ప్ అవుతుంది. ఈ నీటిని తాగితే లివర్ డీటాక్సీఫై చేయడానికి హెల్ప్ అవుతుంది. ఎండుద్రాక్షను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయాన్నే పరగడపున తీసుకుంటే బాడీ కూడా డీటాక్సీఫై అవుతుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన కాలేయంలో పిత్తాన్ని ఉత్పతి చేయడానికి హెల్ప్ అవుతుంది.

జీర్ణ సమస్యలు.. ఎండుద్రాక్షలో కరగని ఫైబర్, సహజ ద్రవాలు ఉంటాయి. కాబట్టి, నానబెట్టిన నీటిని పరగడపున తాగితే మన జీర్ణక్రియ మెరుగవుతుంది. ప్రేగులు శుభ్రంగా మాతరతాయి. మలబద్ధకం దూరమవుతుంది. మన పొట్టని నేచురల్‌గానే క్లీన్ చేయడానికి ఈ వాటర్ బెస్ట్ రెమిడీ అని చెప్పొచ్చు. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల్ని దూరం చేయడానికి ఈ నీరు హెల్ప్ చేస్తుంది



రక్తహీనత.. నానబెట్టిన కిస్‌మిస్ నీటిని తీసుకోవడం వల్ల మనకు ఐరన్, బి కాంప్లెక్స్ విటమిన్లకి గొప్ప మూలం. ఇవి మన బాడీలో ఎర్రరక్తకణాల సంఖ్యని పెంచుతాయి. మనం తినే ఆహారంలోని ఐరన్‌ని గ్రహించేందుకు ఇవి సాయపడతాయి.




# సినిమా ప్రమోషన్‌లో రాజమౌళి స్టైలే వేరు

సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం ఓ ఆర్ట్. అది బాగా తెలిసిన వ్యక్తి రాజమౌళి. ఆయన పబ్లిసిటీ స్ట్రాటజీనే వేరు. ఆయన క్రియేటివ్ ఆలోచనలతో ఆ రీచ్ ఎక్కడికో వెళ్లిపోతుంది. అయితే పబ్లిసిటీలో కూడా రెగ్యులర్‌గా కాకుండా ఆయన కొత్త ఒరవడి తీసుకొస్తారాయన. ప్రస్తుతం మహేష్ బాబుతో చేస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' విషయంలో ఆయన థాట్స్ అన్ని భిన్నంగా ఉన్నాయి. మమూలుగా స్టార్ హీరోల సినిమాలంటే ఎంటైర్ మీడియా అక్కడే ఉంటుంది. ఆయా ఈవెంట్‌లను ఛానళు అన్ని ప్రమోట్ చేస్తాయి. కానీ 15న జరగబోయే గ్లోబ్‌ట్రోట్ ఈవెంట్‌ను జక్కన్న ఎక్స్‌క్లూజివ్‌గా జియో, హాట్‌స్టార్‌కి ఇచ్చేశారు. అలాగే ఈ సినిమా అప్డేట్స్ విషయంలో కూడా కొత్త ఎత్తుగడను ఫాలో అవుతున్నారు. ముందు నుంచీ కూడా ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకుండానే సినిమాకు విపరీతంగా హైప్ తీసుకొచ్చిన రాజమౌళి.. ఇప్పుడు ఏ అప్‌డేట్ లేకుండానే డైరెక్ట్‌గా కంటెంట్ మీడియాకు వదిలేస్తున్నారు. ఇందులో విలన్‌గా నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ అందుకు ఉదాహరణ. ఆ లుక్ వచ్చేవరకు అది వస్తుందన్న సమాచారం కూడా లేదు.సోమవారం 'సంచారి' అనే పాటను విడుదల చేశారు. దీనిపై కూడా ముందస్తు సమాచారం ఏమీ లేదు. డైరెక్ట్ రిలీజ్ చేసేశారు. ఆ పాట వస్తుందని సినిమా సర్కిల్స్‌లోనే చాలా మందికి తెలీదు. ముందుగా పాట యాపిల్ మ్యూజిక్‌లో స్ట్రీమ్ అయింది, తర్వాత యూట్యూబ్‌లో దర్శనమిచ్చింది. కాకపోతే రిలీజ్ అయిన తర్వాత రావాల్సిన రీచ్ ఇప్పటికే వచ్చేసింది. మామూలుగా ఇలాంటి పాట వస్తుందంటే ఫస్ట్ సింగిల్ వస్తుందని, లేదా ఇంకేదో అప్‌డేట్ ఇస్తామని పోస్టర్ రూపంలో ముందుగా సమాచారం ఇస్తారు. ఏ సమయానికి వస్తుందో సమయం కూడా చెబుతారు. ఈ మధ్యన భారీ బ్జడెట్ చిత్రాలన్నీ చేసే పని ఇదే. కానీ రాజమౌళి తీరు చూస్తుంటే ఆ పాత పద్ధతికి స్వస్తి చెప్పినట్లు అర్ధమవుతుంది. ఈ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి కొత్త పద్ధతి ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది.



# రష్మిక మూవీ గర్ల్‌ఫ్రెండ్ సక్సెస్ మీట్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేదుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ తర్వాత రష్మిక, విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమవుతూ వస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

ముఖ్య అతిథిగా వస్తోన్న విజయ్



# పెద్దిలో రహ్మాన్‌తో జానీ మాస్టర్

ఫోటో చూసి మండిపడుతున్న నెటిజన్లు

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఇటీవల ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్‌తో కలిసి ఒక ఫొటో దిగిన విషయం తెలిసిందే. ఈ ఫొటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు జానీ. రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఘటన జరిగింది. అయితే జానీ ఈ ఫొటోను పంచుకున్న వెంటనే కొంతమంది నెటిజన్లు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తితో కలిసి ఫోటో దిగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెహమాన్‌ని తప్పుబట్టడమే కాకుండా జానీ మాస్టర్‌పై విమర్శలు గుప్పించారు. దీనికి సంబంధించిన వివాదం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే జానీ మాస్టర్ వివాదం విషయం రెహమాన్‌కి తెలియదని అందుకే అతనితో కలిసి దిగి ఉంటాడని పలువురు ఆరోపిస్తున్నారు. సింగర్ చిన్మయ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. రెహమాన్ సర్‌కి ఈ వివాదం గురించి తెలియదు. తెలిసి ఉంటే అతడితో కలిసి దిగి ఉండకపోవచ్చంటూ చిన్మయి తెలిపింది. మరోవైపు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిని మళ్లీ సినిమాల్లోకి ఎలా తీసుకున్నారంటూ చిత్రబృందం ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు.




# ఫిక్షనల్ క్రైమ్ డ్రామా కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ కాంత. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. రానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది దుల్కర్ సల్మాన్ టీం. కాంతను ముందుగా లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం. ఫస్ట్ లుక్ టెస్ట్ పూర్తి చేసినప్పుడు ఇద్దరు డైరెక్టర్లు అక్కడే ఉన్నారు. ఇద్దరు డైరెక్టర్ల టీమ్స్ కూడా రెండులుక్స్‌లో ఉన్న కామన్ థింగ్‌ను కనుగొనేందుకు ప్రయత్నించాయి. కాంతలో 80స్ పీరియాడిక్ లుక్‌లో మారిపోవాల్సి ఉంటుంది. మీరు ఈ రెండు లుక్స్ కూడా సరిపోల్చుకోవచ్చు. కాంతలో క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించాల్సి రావడంతో అది సాధ్యం కాలేదు. కాంత ప్రొడక్షన్స్ పనుల్లో ఆలస్యం కూడా దీనికి ఒక కారణమంటూ చెప్పుకొచ్చాడు దుల్కర్ సల్మాన్. ఇండియన్ యాక్టర్, సినిమాటిక్ సింగర్‌గా పాపులర్ అయిన ఎంకే త్యాగరాజ భగవతార్ ప్రయాణం స్ఫూర్తిగా సాగే ఫిక్షనల్ క్రైం డ్రామా అని అన్నాడు దుల్కర్ సల్మాన్. అంతేకాదు కాంత సాధారణ పీరియాడిక్ డ్రామా కాదని.. మోడ్రన్ సినిమా చూసిన అనుభూతిని ఇస్తుందని చెప్పారు రానా, దుల్కర్ సల్మాన్. ఇప్పటికే కాంత మూవీ నుంచి చేసిన అమ్మాడివే సాంగ్, రేజ్ ఆఫ్ కాంత ట్రాక్ సినిమాలపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా

# డింపుల్ హయతికి కలసి వచ్చేనా ?



సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'గల్ఫ్'మూవీతో నాయికగా తెరంగేట్రమ్ చేసిన డింపుల్ హయతీ ఈ మధ్య కాలంలో తన నటనకంటే వివాదాస్పద అంశాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. 2023లో ఓ పోలీస్ ఆఫీసర్ తో తగవు పడిన విషయంలోనూ, కొద్ది నెలల క్రితం ఇంటి పనమ్మాయి ఇచ్చిన ఫిర్యాదుతోనూ డింపుల్ హయతీ, ఆమె భర్త విక్టర్ డేవిడ్ మీడియాలో కెక్కారు. తెలుగులో రెండేళ్ళ క్రితం గోపీచంద్ 'రామబాణం'సినిమాలో చివరిగా నటించిన డింపుల్ హయతీకి ఆ తర్వాత మరే సినిమాలోనూ ఛాన్స్ దక్కలేదు. అయితే తాజాగా మాస్ మహరాజా రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. డింపుల్ హయతీతో పాటు ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్. విశేషం ఏమంటే ఆషికా రంగనాథ్... రవితేజ సరసన నటించడం ఇదే మొదటిసారి కానీ డింపుల్ హయతీ గతంలో రవితేజతో 'ఖిలాడీ' (ఐఠత్గి÷జీటతి) మూవీలో నటించింది. ఆ సినిమాలో తన గ్లామర్ తో, డాన్స్ తో డింపుల్ ఆడియెన్స్ ను మెప్పించినా... సినిమా మాత్రం కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత వచ్చిన 'రామబాణం' కూడా నిరాశకే గురిచేసింది. దాంతో ఇప్పుడు అమ్మడి ఆశలన్నీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా మీదనే ఉన్నాయి. సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఒక వేళ హిట్ అయితే... డింపుల్ హయతీ మళ్ళీ ట్రాక్ లోకి వచ్చే ఆస్కారం ఉంటుంది. మరికొన్ని అవకాశాలు లభించి, కెరీర్ ఇంకొంతకాలంగా సాఫీగా సాగిపోతోంది.



# బ్యాడ్ గర్ల్ చూడదగ్గ మూవీ అంటున్న శోభిత

ఇండస్ట్రీలో వివాదాస్పదమైన సినిమాలు చాలానే ఉన్నాయి. బ్యాడ్ గర్ల్ చిత్రంపై అక్కినేని కోడలు శోభితా ప్రశంసలు కురిపించింది. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అక్కినేని కోడలిని అంతగా మెప్పించిన సినిమా ఏది అంటే.. బ్యాడ్ గర్ల్ అంజలి శివరామన్ ప్రధాన పాత్రలో వర్ష భరత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్యాడ్ గర్ల్. వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ నిర్మించిన ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచే వివాదాలను ఎదుర్కొంటుంది. ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అమ్మాయి.. తన యుక్త వయస్సులని లైంగిక కోరికల గురించి చెప్పడం, వాటిని తీర్చుకోవడానికి తహతహలాడడం లాంటివి చూపించడంతో బ్రాహ్మణ సంఘాలు మండిపడ్డాయి. ఈ సినిమాను బ్యాన్ చేయాలనీ డిమాండ్ చేశాయి. ఇక బ్యాడ్ గర్ల్ సినిమా సెప్టెంబర్ లో రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. వివాదం వలన ఎక్కువ పేరు తెచ్చుకోలేకపోయిన ఈ సినిమా ఈ నెల నుంచే జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. సినిమా బావున్నా కూడా వివాదం అవుతుందేమో అన్న భయంతో ఎవరు కూడా ఈ చిప్తం÷-రపై స్పందించలేదు. తాజాగా అక్కినేని కోడలు శోభితా మాత్రం బ్యాడ్ గర్ల్ చిత్రం తనకు బాగా నచ్చిందని పోస్ట్ పెట్టింది. 'బ్యాడ్ గర్ల్.. నన్ను నవ్వించింది.. కన్నీళ్లు పెట్టించింది. మంచి సినిమా చూసిన అనుభూతిని అందించింది. అందరూ చూడాల్సిన సినిమా.. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ చిత్రాన్ని నేను సిఫార్సు చేస్తున్నాను. ఇది మనకోసం.. వర్ష భరత్ మరియు అంజలి శివరామన్ ను అభినందించాలి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఒక్కసారిగా ఈ సినిమాపై ఎక్కడలేని హైప్ వచ్చేసింది.

# ఆంధ్రాకింగ్ తాలూకా.. ప్రోమో సాంగ్ విడుదల




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వస్తున్న ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మూవీ నుంచి 'ఫస్ట్ డే ఫస్ట్ షో' సాంగ్ ప్రోమోను చిత్ర బృందం మంగళవారం విడుదల చేసింది. దీనికి సంబంధించిన పూర్తి పాట ఈ బుధవారం విడుదల కాబోతుంది. రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ పి. మహేశ్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,